జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 29 | జులై | 2025 ◆ పేజీలు : 4

# అర్జీదారులు ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తులు ఇవ్వకూడదు

- **గిరిజన దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్**



**భద్రాచలం, జూలై 28,ప్రజాజ్యోతి :** గిరిజన దర్బార్ అర్జీదారులు ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి దరఖాస్తులు ఇవ్వకూడదని, స్వయం ఉపాధితో జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో పీవో రాహుల్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత త్వరగా అర్హులైన గిరిజనులకు

మిగతా 2 లో...





# పత్తి మధ్య మునగ నాటండి

## లాభాలను రెట్టింపు చేసుకోండి

- **రైతులకు ముఖ్య సూచనలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 28, ప్రజాజ్యోతి:** పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు సలహాలు అందించారు,. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్ లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయ వంతంగా కొనసాగిస్తున్నారన్నారు, అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో తాము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగిందన్నారు, అదేవిధంగా పత్తితో పాటు, మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుందని అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు. ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి–ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే

మిగతా 2 లో...



# భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చలేకపోతున్న కాంగ్రెస్

- **నెలలు గడుస్తున్నా పూర్తికాని కరకట్ట పనులు**
- **బీఆర్ఎస్ హయాంలో నిధులే తప్ప భద్రాద్రికి కాంగ్రెస్ ఇచ్చిన నిధులెక్కడ**
- **స్థానిక ఎన్నికల్లో భద్రాచలంలో గులాబీ జెండా ఎగరాలి**
- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

**భద్రాచలం, జూలై 28,ప్రజాజ్యోతి :** భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేటాయించిన కరకట్ట నిర్మాణ పనుల నిధులు పక్కదారి పట్టాయని, ఇప్పటివరకు ఇంకా ఆ పనులు జరుగుతూనే ఉన్నాయి తప్ప పూర్తయ్యేదెన్నడో అర్థంకావడంలేదన్నారు. రెడ్డిసత్రం రోడ్లో కరకట్ట రిటర్నింగ్ వాల్ కూలిపోయి ప్రజలు భయ భ్రాంతులకు గురవుతుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కరకట్ట పనులు

మిగతా 2 లో...

# భద్రాద్రిలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో హైఅలెర్ట్





- **విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు**

**భద్రాచలం ,జూలై 28,ప్రజాజ్యోతి:** భద్రాచలంలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు హైఅలెర్ట్ ప్రకటించారు. సోమవారం సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పట్టణవ్యాప్తంగా

మిగతా 2 లో...

# ట్రైబల్ మ్యూజియాన్ని తిలకించిన కేంద్ర జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం





**భద్రాచలం, జూలై 28, ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని కేంద్ర జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం సోమవారం తిలకించింది. సోమవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు కేంద్రం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పరిశీలన చేసేందుకు గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనుల కుటుంబాలను వారికి అందుతున్న పథకాల గురించి వివరాలు సేకరణలో మ్యూజియంను సందర్శించినట్లు ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. మ్యూజియంలో పొందుపర్చిన

మిగతా 2 లో...

## అర్జీదారులు ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తులు ఇవ్వకూడదు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని యూనిట్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు పెట్టుకున్న అర్జీల్లో పోడు భూములు, వ్యక్తిగత, భూ సమస్యలు, గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్, ఐదవతరగతిలో సీట్లు ఇప్పించడం, గిరిజన వికాసం ద్వారాబోర్లు వేసుకోవడానికి అనుమతి, ట్రైకార్ ద్వారా బోరు, కరెంటు, మోటారు వేసుకోవడానికి అనుమతులు, వితంతు పెన్షన్లు, పోడు పట్టాల పేర్లు మార్పు, కిరాణాషాపులు, ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకునేందుకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్నత చదువుకు ఆర్థికసాయం తదితర వాటికి సంబంధించి అర్జీలు గిరిజనులు సమర్పించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డీటీ ఆర్వోఎస్ఆర్ లక్ష్మినారాయణ, ఏడీ అగ్రికల్చర్ ఎస్వో భాస్కర్, ఏపీవో పవర్ వేణు, పీవీటీజీ అధికారి రాజారావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనసూయ, ఐటీడీఏ వివిధ విభాగాల యూనిట్ అధికారులు నరేందర్, భార్గవి, ప్రసాద్, మోహన్ పాల్గొన్నారు.

## భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చలేకపోతున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి...)

పూర్తికాక ఎప్పుడు వరదలొస్తాయోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో 20 నెలల కాలంలో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పాలన వచ్చాక ప్రజలకు కష్టాలు పెరిగాయన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలుచేసేలా నాయకులు ప్రజలకు వివరించి కాంగ్రెస్పై దండెత్తాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో భద్రాచలం మండలంపై గులాబీ జెండా ఎగరాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ మానే రామకృష్ణ, మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, మండల సీనియర్ నాయకులు జయప్రేమ్కుమార్, అయినాల రామకృష్ణ, సోషల్ మీడియా అధ్యక్షుడు ఇమంది నాగేశ్వరరావు, బాసిబోయిన మోహన్రావు, దుమ్ముగూడెం మండల నాయకులు రావులపల్లి పృథ్వీ, లంకపల్లి విశ్వనాథ్, మహిళా నాయకులు ప్రియాంక పాల్గొన్నారు.

## భద్రాద్రిలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో హైఅలెర్ట్



(మొదటి పేజీ తరువాయి...)

విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బస్టాండ్ ఏరియా నుంచి మొదలుపెట్టి యూబీ రోడ్డు, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, చెక్ పోస్ట్ మీదుగా పోలీసులు నడుచుకుంటూ ప్రాంతాలవారీగా వెళ్లి ప్రతి అంగుళాన్ని పరిశీలించారు. పలు లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడ బస చేస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన కూడళ్లలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, భారీ వాహనాలను ఆపి సంబంధిత ధ్రువపత్రాలను, వాహనాలను తనిఖీ చేశారు. జరిమానాలు: రోడ్లపై వాహనాలను నిలిపిన వారికి, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారికి, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి, సంబంధిత ధ్రువపత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. ఈ తనిఖీలలో సీఐ నాగరాజుతో పాటు ఎస్సై శ్యామ్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి మధ్య మునగ నాటండి

(మొదటి పేజీ తరువాయి...)

దశకు చేరుతుంద నీ ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చని ,ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలు చేస్తుందన్నారు, ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు. మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం ,ఉపాధి రెండింటినీ సాధించ వచ్చని, ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు అన్నారు, అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు ఉంటుందన్నారు, మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవని ,ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు, ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19,000 వరకు లాభం పొందపచ్చని ,ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు. డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవ పచ్చని, యూరియా బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి అన్నారు, అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట లో ఫామ్ పౌండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు అని అన్నారు, ఈ ఫామ్ పౌండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చన్నారు. వరిగడ్డి ని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . చేపల పెంపకం కోసం ఎకరాలు ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయన్నారు, మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు .ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ,దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు. కొత్తగూడెం జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారమని, మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ.10-12 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు. పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలని, ఇందులో 90% సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు, తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే తాము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నామన్నారు ,అప్లికేషన్లు, సమాచారం, ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తామ నీ కలెక్టర్ తెలిపారు. రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలన్నారు, ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుందని ,మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంద నీ కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ట్రైబల్ మ్యూజియాన్ని తిలకించిన కేంద్ర జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం

(మొదటి పేజీ తరువాయి...)

కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలు తిలకించి ఆనందం వ్యక్తం చేశారన్నారు. మ్యూజియం తిలకించిన బృందం సభ్యులు మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను నేటితరం గిరిజన యువతీ, యువకులకు, గిరిజన బాల, బాలికలకు, పర్యాటకులకు తెలిసేలా కళాఖండాలు ఏర్పాటు చేయడం, చరిత్ర ప్రదర్శించడం వల్ల నేటితరం గిరిజనులే కాకుండా పర్యాటకులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటున్నారన్నారు. పాతకాలపు వస్తువులు, కళాఖండాలు, ఆభరణాలు, పెయింటింగ్ చిత్రాల గురించి స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసేలా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియచేయడం చాలా బాగుందన్నారు. గిరిజన వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు. అనంతరం గిరిజన మహిళలు తయారుచేస్తున్న మిల్లెట్ బిస్కెట్ల తయారీకేంద్రాన్ని సందర్శించి తయారీకి వాడే ఆహార పదార్థాల గురించి మహిళలను అడిగి తెలుసుకుని దేశ ప్రధాని మన్కీ బాత్లో ప్రజలందరికీ తెలిసేలా ప్రసంగించడంతో భద్రాచలం పేరు లండన్ వరకు పాకిపోయిందని, అందుకు ఐటీడీఏ పీవో రాహుల్ సహకారం ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రూ.3వేలకు వివిధ రకాల మిల్లెట్లను వారు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, డీఎస్ఈవో ప్రభాకర్రావు, అపర్ణ, మాధవి పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**ఇల్లెందు, జులై 28, ప్రజాజ్యోతి:** శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో యువత మత్తు పదార్థాలైనా గంజాయి, డ్రగ్స్, మద్యం లాంటి మత్తు పదార్థాలతోపాటు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని ఇల్లెందు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సిఐ) తాటిపాముల సురేష్ విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ మూడవ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ట్రస్మా ఆద్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ మాట్లాడుతూ పిల్లలను అమితంగా ప్రేమించే తల్లి తండ్రులను బాధ పెట్టే పనులను విద్యార్థులు చేయవద్దన్నారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా పెద్ద నేరం అవుతుందని సూచించారు. చెడుకు దూరంగా ఉండాలని, చెడు చూడొద్దు, చెడు మాట్లాడొద్దని, చెడు వినవద్దని జాతిపిత మహాత్మాగాంధీ అన్న మాటలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. మత్తు పదార్థాలు విద్యార్థులను యువతను ప్రధానంగా చెడు మార్గంలోకి పైనుంచి వాటిలో సెల్ ఫోన్ ఒకటి అన్నారు. ఈ సెల్ ఫోన్ మనకు ఎంత ఉపయోగపడుతుందో అంతమేరకే వినియోగించుకోవాలని, హద్దు మీరి వినియోగిస్తే ఇబ్బందులు కేసుల పాలు అవుతారని పేర్కొన్నారు. మంచి అంశాన్ని తీసుకోని వ్యాస రచన పోటీలను నిర్వహించిన ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను అభినందించారు. మంచి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం ఇల్లందు సిఐ సురేష్ నూతనంగా బాధ్యతలు చేపట్టినందున ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్, ట్రస్మా రాష్ట్ర నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ట్రస్మా నాయకులు వెంకటస్వామి, తుమ్మలపల్లి ప్రసాద్, డాక్టర్ టి. సుధాకర్, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, సర్వేశ్వరరావు, దండ రాంచందర్, వి. మహేందర్, ఒంగూరి శ్రీనివాసరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఆర్ఎంపీ మృతి

**టేకులపల్లి,జూలై 28,ప్రజాజ్యోతి:** మండలం కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో ఓ ఆర్ఎంపీ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసకుంది. టేకులపల్లి ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి మండల కేంద్రంలోని సిని మాహోల్ బజార్ కు చెందిన యనగంటి రవికాంత్ (36) స్థానికంగా క్లినిక్ నడుపుతూ జీవనం గడుపుతున్నాడు. అదివారం ఇంట్లో నుంచి స్నేహితులు ఫోన్ చేయడంతో బయటికి వెళ్ళి వచ్చాడని,తరువాత తన ఇంట్లో పడుకున్న రవికాంత్ తన భార్య మణి రాత్రి 7:80 సమయంలో వెళ్ళి చూడగా నోటి నుండి నురగ వస్తుండగా గమనించిన భార్య తన మామ అర్జున్ రావుకు చెప్పగా అర్జున్ రావు వెళ్ళె సరికి రవికాంత్ కండ్లు తెలవేసి ఉన్నాడు. హాస్పిటల్కు తీసుకెళ్లే లోపే మరణించాడనీ, రవికాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారునీ తెలిపారు. మృతుడికి భార్య,పాప కలరు. తండ్రి యనగంటి అర్జున్రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏ. రాజేందర్ తెలిపారు.





### మృతుడి కుటుంబనికి ఆర్ధికసాయం అందజేత..

టేకులపల్లి మండల కేంద్రలోని ఆర్ఎంపీ వైద్యుడు రవికాంత్ కుటుం బానికి టేకులపల్లి ఎస్ఐ ఏ రాజేందర్ 5వేలు, టేకులపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్లావ త్ రెడ్యానాయక్ 5వేలు ఆర్థికసాయం అందజేసి మృతదేహానికి నివాళులు అర్పించి, కటుంబసభ్యులను పరామర్శించారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూలై 28,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరా బాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింప చేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభా తం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం,నిత్యహోమాలు,నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహిం చారు. స్వామివారి బేడామండపం లో నిత్యకల్యాణాన్ని నిర్వహిం చారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్ధప్రసాదాలు అందజేశారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



**టేకులపల్లి, జూలై 28, ప్రజాజ్యోతి:** మండలంలోని మద్రాస్ తండాకు చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన కేసు సోమవారం నమోదైంది. టేకులపల్లి ఎస్ఏ ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మద్రాస్ తండా కు చెందిన బానోత్ సూర్యం (45) తండ్రి తరియా సూతరి పని చేస్తుంటాడు.ఈ క్రమంలో ఈ నెల 10న ఉదయం సూతరి పని కోసం రోజువారిగానే కొత్తగూడెం వెళ్ళి వస్తనాని చెప్పి వెళ్ళాడు. సాయత్రం వరకు ఇంటికి రాకపోవడంతో చూట్టుపక్కల వారికి బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకి లభించలేదు. సూర్యం భార్య శౌరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ ఆలకుంట రాజేందర్ తెలిపారు.

## గ్రామ దేవతలకు బోనాల సమర్పణ



**టేకులపల్లి, జూలై 28,ప్రజాజ్యోతి :** మండలంలోని వెంకట్య కొత్త తండా (పి)గ్రామంలోని పెద్ద మనుషులు ఆధ్వర్యంలో సోమవారం గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనం తీసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగించి గ్రామ దేవతలకు సమర్పిం చారు.అనంతరం మహిళలు గ్రామ దేవతలకు ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత,మహిళలు పాల్గొన్నారు.

## బోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక వాహన తనిఖీలు - బోడు ఎస్సై పి. శ్రీకాంత్



**టేకులపల్లి, జూలై 28,ప్రజాజ్యోతి:** మావోయిస్టు వారోత్సవల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు డిఎస్పి ఎన్.చంద్ర భాను,టేకులపల్లి సిఐ సత్య నారాయణ సూచనల మేరకు బోడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.శ్రీకాంత్ విధుల్లో భాగంగా బోడు ఏరియా నందు వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో వుంటూ , ఎవరి మీద అయినా అనుమానం కలిగిన అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపించిన అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలిపి పోలీస్ వారికి సహకరించగలరు అని బోడు ఎస్ఐ పి. శ్రీకాంత్ కోరారు.

## ఇల్లందులో పోలీసుల సెర్చ్ ఆపరేషన్



**ఇల్లందు, జులై 28, ప్రజాజ్యోతి:** జిల్లా ఎస్పీ, కొత్తగూడెం ఓఎస్డి ఆదేశాలు, డిఎస్పి సూచనల మేరకు సోమవారం ఇల్లందులో మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో సరిహద్దుల్లో హై అలర్ట్ లో భాగంగా సీఐ ఆధ్వర్యంలో ఆపరేషన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు వారోత్సవాలు జరపాలని మావోయిస్టుల పిలుపు మేరకు ఛత్తీస్గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్ర సరిహద్దుల్లో పోలీసుల విస్తృత తనిఖీలు చేపడున్నారు. పట్టణంలో సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్నిక్షుణ్ణంగా పరిశీలిస్తూ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలో మావోయిస్టుల కార్యకలాపాలకు ఎవరైనా సహాయపడితే అది మా దృష్టికి వస్తే మాత్రం వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు శ్రీనివాస్ రెడ్డి, హసీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన



**బూర్గంపహాడ్, జూలై 28 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పరిశీలించారు. బూర్గంపహాడ్ అంబేద్కర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి మాట్లాడారు. అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, ఇళ్లు నిర్మించుకునే పేదలు డ్వాక్రా సంఘాల ద్వారా రూ. లక్ష వరకు సహాయం తీసుకుని ఇళ్లు నిర్మించుకోవచ్చన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కైపు వరమ్మ, భజన సతీష్, కేసుపాక మహేష్, బర్ల నాగమణి, చోటె, నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, జి.ప్రబీణ్ కుమార్, అలవాల దుర్గాప్రసాద్, నందిపాటి వెంకటేశ్వర్లు, రాజేష్, తోకల వెంకటరమణ, కళావతి, గొర్ల వెంకటేశ్వర్లు, మల్లేష్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## ఇసుక లారీలతో ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయించాలి

- ఇసుక లారీలను నిలుపుదల చేసి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాలి
- భద్రాచలంలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో



**భద్రాచలం, జూలై 28,ప్రజాజ్యోతి :** ఇసుక లారీల వల్ల రోడ్లు ధ్వంసమవుతున్నాయని, వాటికి మరమ్మతులు చేపట్టాలని, అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ఇసుక రీచ్ యజమానులతో లాలూచీ పడి నియోజకవర్గ అభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి, కారం పుల్లయ్యలు అన్నారు. సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక లారీల వల్ల రోడ్లు ధ్వంసమవుతున్నాయని, అధికారులు నిర్లక్ష్యం వీడి చర్యలు చేపట్టాలని బ్రిడ్జి సెంటర్లో నాయకులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల అండదండలతో నిర్వహిస్తున్న ఇసుక రీచ్ల కారణంగా రహదారులు మొత్తం ధ్వంసమవుతున్నాయని, ఈ సమస్యపై ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పలుమార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి ప్రజలు తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదన్నారు. ఇసుక లారీలు వందల సంఖ్యలో ప్రయాణం చేస్తుండటంతో రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం రోడ్ల మరమ్మతులు చేపట్టి ఇసుక లారీలు రోడ్లపై తిరగకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్బాబు, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వెంకటరామారావు, సంతోష్ కుమార్ , సీతాలక్ష్మి, నాదెళ్ల లీలావతి, అజయ్కుమార్, భూపేంద్ర, జ్యోతి, కుసుమ, ఫిరోజ్, నకిరికంటి నాగరాజు, రాఘవయ్య, కనకశ్రీ, కుంజా శ్రీనివాస్లు పాల్గొన్నారు.

## రామయ్యకు వెండి శఠారి బహుకరణ



**భద్రాచలం కల్చరల్ , జూలై 28,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతా రామచంద్ర స్వామి వారికి భద్రాచలానికి చెందిన భక్తులు సంక రామచంద్ర మూర్తి, శశిదేవి దంపతులు సోమవారం రూ.60వేలతో 485 గ్రామాల వెండితో త యారుచేయించిన శఠారిణి బహుకరించారు. ఆలయ ఈవో రమాదేవికి వెండి శఠారిణి ఆ దంపతులు అందించారు. ముందుగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు తీర్ధప్రసాదాలు అందించారు.

## తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించిన తనయ

- తండ్రికి కొరివి పెట్టిన తనయ



**టేకులపల్లి, జూలై 28,(ప్రజాజ్యోతి:** మండలం కేంద్రం లో తండ్రికి కూతురు తల కొరివి పెట్టింది.మండల కేంద్రానికి చెందిన ఎనగంటి రవికాంత్ కుటుంబంతో కలిసి స్థానికంగా నివాసం ఉంటున్నారు. ఆర్ఎంపి వైద్యం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నిన్నటి వరకు బాగానే ఉన్న వ్యక్తి ఒక్కసారిగా మృతి చెందడంతో వాళ్ల కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన వ్యక్తికి కుమారులు లేకపోవడంతో ఒక కుమార్తె అయినటువంటి లక్ష్మీ ప్రసన్న దహన సంస్కారాలు చేసింది.

## దారపాడు కాలనీ నుంచి కిష్టారం బాగుపడేనా.?

- గుంతలమయమైన రోడ్డు, ఇబ్బందులు పడుతున్న ప్రజలు.
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్



**టేకులపల్లి,జూలై 28,(ప్రజాజ్యోతి:** దారపాడు కాలనీ నుంచి కిష్టారం రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామం లో పర్యటించారు.ఈ సందర్భంగా అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రోడ్డును వారు పరిశీలించారు. ప్రజా సమస్యలు అడిగి వారు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు,ఏళ్ళ తరబడి రోడ్డు లేక కొత్తూరు,దారపాడు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు అని వారు ఆరోపించారు. గిరిజన ప్రజలకు రోడ్డు నిర్మాణం అవుతుందన్న ఆశలు అడియాశలు చేశారని ఆయన విమర్శించా రు.కోయగూడెం ఓసి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినిరల్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మండలం లో విషజ్వరాలు ప్రబలుతున్నాయని,గ్రామాల్లో వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.డెంగీ దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, కొత్తూరు గ్రామస్తులు జార ముత్తయ్య, జారసమ్మయ్య,ఇరప బుచ్చయ్య,ఇరప స్వామి, ఇరప నర్సయ్య,పాయం మల్లేష్,నాలి శేఖర్,ఎల్లబోయిన రాంబాబు,ఇరప దేవరాజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**ఇల్లందు, జూలై 28, (ప్రజాజ్యోతి:** జిల్లా ఎస్పీ ఆదేశాలు, ఇల్లందు డిఎస్పి సూచనల మేరకు సోమవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు సిఐ తాటిపాముల సురేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూఎలాంటి చిన్న పెద్ద నేరాలకు పాల్పడిన, ప్రత్యక్షంగా, పరోక్షంగా గాని నేరాలలో ప్రమేయానికి పాల్పడిన చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పద్ధతి మార్చుకొని చట్ట పరిధిలో సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. సరైన కారణం లేకుండా రాత్రి సమయాలలో సంచరించినట్లయితే ఏదో నేరానికి పాల్పడబోతున్నట్లుగా భావించడం జరుగుతుందన్నారు.

# ఆ గ్రామానికి కనీస మౌలిక సౌకర్యలకు నోచుకోలేదు

- నారాయణ సేవ సమితి

నిత్యా వస్తువులు వితరణ





**పాల్వంచ(రూరల్),జూలై 28,(ప్రజాజ్యోతి:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయితీ పరిధిలోని ధర్మాజీగూడెం గ్రామం అనే అడవి ప్రాంతంలో ఛత్తీస్గడ్ నుండి సుమారు 60 కుటుంబాలు వలస వచ్చి జీవనం కొనసాగిస్తున్నారు,వారు వలసవచ్చి సుమారు 20సంవత్సరాలు అవుతుందని తెలంగాణాలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ మా గ్రామానికి ఎలాంటి రోడ్డు సౌకర్యం లేదు,కాలిబాటనే నడుస్తున్నామని తెలిపారు.కరెంట్,మంచినీటి సౌకర్యలు,పిల్లలు చదువుకోవాడని బడి లేకపోవడంతో ఎలాంటి సౌకర్యలకు నోచుకోలేదు.అని ఆవేదన వ్యక్తం చేసారు. కరెంట్ లేక అంధకారంలోనే జీవనం సాగిసున్నామ కొన్ని సంవత్సరాలు పేటచెరువు పరిసర అడవిప్రాంతంలో ఉంటున్నక్రమంలో పాముకరిచి అమ్మాయి చనిపోయిన సంఘటనలు ఉన్నాయని వాపోయారు.చాలా దుర్భరమైన జీవితం గడుపుతున్నామని అన్నారు.ఆ గ్రామానికి చెందిన సిద్ధు అనే యువకుడు నారాయణ సేవ సమితి వారికి కలిసి ఆ ఊరి బాధలు వివరించారు,మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన పాల్వంచ కు చెందిన నారాయణ సేవ సమితి సభ్యులు 60 కుటుంబాలకు సరిపోను చిన్న వాళ్ళకి పెద్దవాళ్ళకి అందరికీ దుస్తులు పంపిణీ,ఒక్కొక్క కుటుంబానికి 5 కిలోల బియ్యం మంచి నూనె ప్యాకెట్ ఉల్లిపాయలు పసుపు కారం,ఉప్పు, మరియు వంటకి కావలసిన వంట పాత్రలు పంపిణీ చేశామనిచేసి మానవత్వం చాటుకున్నారు.ఎందుకు గాను ప్రజలు వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వార్తకసంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాలపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టి సారించి వారిసమస్యలను తెలుసుకొని వారికీ వారికీ అవసమైన మౌలిక సదుపాయాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు

### ప్రాథమిక పాఠశాలను నిర్మించాలి

ప్రాథమిక హక్కులైన విద్య వైద్యం కల్పించాలని అదే తరుణంలో ధర్మాజీగూడెం గ్రామంలో సుమారు 25మంది బడిడుపిల్లలు వున్నారని,ఇక్కడి పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే ఎక్కడో అడవిలో సరైన రహదారి లేని మార్గంలో మూడు కిలోమీటర్లు మేర వెల్లి రావాల్సివస్తుందని,వెళ్లి వచ్చే క్రమంలో పాములు, తెల్లుకుట్టి ప్రాణాలు పోయే ప్రమాదం లేకపోలేదు ఇదే గ్రామంలో ప్రాథమిక పాఠశాలను నిర్మించాలని ఆదివాసీ ప్రజలు కోరుతున్నారు.

### జిల్లా కలెక్టర్ స్పందించాలి

జిల్లా కలెక్టర్ కూడా ఆదివాసీ గ్రామాలను సందరించి కనీస మౌలిక వసతులు కల్పించి ఆర్థిక భరోసా కల్పించి ఆదుకోవాలని, ఈ సందర్భంగా కోరుతున్నామని తెలిపారు.మంచినీళ్లు లేవు రోడ్డు లేవు,కరెంటు లేదు అంధకరంలోనే బ్రతుకుతున్నారు.కనీస మౌలిక వసతులు వెంటనే కల్పించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నారు.కార్యక్రమంలో నారాయణ సేవ సమితి అధ్యక్షులు మాలే రాజేష్, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, నారాయణ సేవా సమితి సభ్యులు,వసుంధర రామ, కొప్పరపు నగేష్,గుండా రజనీకాంత్, బచ్చు శ్రీనివాస్,డోగిపర్తి సతీష్,కేశ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల విడుదలకై.... కదం తొక్కిన విద్యార్థి లోకం

- ఫీజులు చెల్లించకపోతే సచివాలయం ముట్టడిస్తాం.
- రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు నిర్వహిస్తాం.
- వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన.
- విద్యార్థి సంఘ నేతలు పోలీసుల మధ్య స్వల్ప తోపులాట...
- డాక్టర్ వివేక్ డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్



**పాల్వంచ(రూరల్),జూలై 28, (ప్రజా జ్యోతి:** -భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్, డైట్ బిల్లులు విడుదల చేయాలని,పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భద్రాద్రి కొత్తగూడెం చలో కలెక్టరేట్ నిర్వహించారు.తొలుత కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలో మూతపడుతున్నాయని,యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని అన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని,5 నెలల కాలంలో పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని, రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని,రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించాలని,రాష్ట్ర యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనంలో ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు.అదేవిధంగా జాతీయ నాయకులు మాలోత్ శాంతికుమార్ మాట్లాడుతూ...ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్లో ఉన్న మధ్యాహ్నభోజన పథక పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.గురుకులాల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలను ఆపాలని కోరారు.రాష్ట్ర నాయకులు బు:ర. వీరభద్రం మాట్లాడుతూ... రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు.రాష్ట్రంలో వున్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలకు పర్మిషన్ ఇస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కేళోత్ సాయికుమార్, గుగులోత్ సూర్య ప్రకాష్,భూక్య శ్రీకాంత్, సిహెచ్ రామచరణ్,శివవర్మ, దేవేందర్,వీరేష్,దినేష్,దిలీప్, జవహర్,రమేష్,శిరీష,కళ్యాణి, ఉమారాణి,నిరోష తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు

- ఎస్ ఐ. ముత్తినేని సోమేశ్వర్



**ఆళ్ళపల్లి,జూలై28,(ప్రజాజ్యోతి:** ఈనెల 28వ తారీకు నుండి వచ్చే నెల 3తారీకు వరకు మావోయిస్టు వారోత్సవ నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు డిఎస్పి ఎన్.చంద్ర భాను, సిఐ సత్యనారాయణ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ. సోమేశ్వర్ విధుల్లో భాగంగా ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి వారు మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల సమాచారం అందించాలని ఎస్ ఐ. ముత్తినేని సోమేశ్వర్ కోరారు.ఈ కార్యక్రమం స్థానిక స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.